## హెూళీ కలర్ ఫుల్‌గా జరుపుకోవాలి

- బాధల్లో ఉన్న వారికి ఓదార్పునివ్వాలి
- సహజ సిద్ధమైన రంగులు వాడాలి
- ఉమ్మడి జిల్లా ప్రజలకు ఎంపీ నామ నాగేశ్వరరావు హెూళీ శుభాకాంక్షలు

4వ పేజీలో..



keratam.in www.digital.keratam.in
కెరటం
డిజిటల్ విప్లవం
మంగళవారం 07, మార్చి 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

## గ్రీవెన్స్ ఫిర్యాదులు

# పరిష్కరించాలి

- సంబంధిత అధికారులకు కలెక్టర్ వీపీ.గౌతమ్ ఆదేశం..
- ఐడీఓసీ సమావేశ మందిరంలో ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరణ

(ఖమ్మం-కెరటం న్యూస్) :

గ్రీవెన్స్ డేలో ప్రజలు సమస్యల పరిష్కారానికి సమర్పిం చిన దరఖాస్తులకు ప్రాధాన్యత నిచ్చి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్, ఐడిఓసి సమావేశ మందిరంలో గ్రీవెన్స్ డే నిర్వహించి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. స్వీకరించిన దరఖాస్తుల ను పరిష్కారానికి ఆదేశాలు ఇస్తూ, సంబంధిత శాఖ అధికారికి అందజేశారు. ఈ సందర్భంగా ముదిగొండ మండలం మేడేపల్లి గ్రామానికి చెందిన అజిత, న్యూలక్ష్మీపురం గ్రామం నుండి ఎస్కె. ఖాదర్ లు తమకు సదరం క్యాంపులో పాల్గొనే అవకాశం కల్పించగలందులకు కోరగా, డిసిహెచ్ఎస్ కు తగు చర్యకై కలెక్టర్ ఆదేశించారు. వైరా మండలం, లింగన్నపాలెం గ్రామానికు చెందిన విశ్వబ్రాహ్మణులు, తాము బిసి కార్పొరేషన్ నుండి 2017-18 లో ఋణ మంజూరు కొరకు దరఖాస్తు చేసినట్లు, జాబితాలో పేర్లు వచ్చిన, ఋణం ఇప్పటికి మంజూరు కాలేదని, మంజూరు చేయించగలందులకు దరఖాస్తు చేయగా, జిల్లా బిసి సంక్షేమ అధికారిణి ని తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. రామాలయంగుడి, పాండురంగాపురం, ఖమ్మం నుండి బోయిన విజయలక్ష్మి తనకు డబల్ బెడ్ రూం ఇల్లు మంజూరుకు కోరగా, తహసీల్దార్ కు తగుచర్యకై ఆదేశించారు. మిగతా 2లో..



## రెవెన్యూ సమస్యలు త్వరగా పరిష్కరించాలి

2 లో

- తహసీల్దార్లతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్



## చావా అప్పారావు ఆదర్శప్రాయుడు

- దేశంలో రాష్ట్రంలో పొంచి ఉన్న బిజెపి మతోన్మాద ప్రమాదం
- తిప్పికొట్టేందుకే 17న జన చైతన్య యాత్రలు
- సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

4వ పేజీలో..

## రేషన్ షాపుల్లో కలెక్టర్ గౌతమ్ ఆకస్మిక తనిఖీలు

3 లో





## పేదల కళ్ళల్లో ఆనందం కోసమే కంటి వెలుగు

- వేలాది కుటుంబాలకు అండగా మారిన బృహత్తర పథకం కంటి వెలుగు
- సీఎం కేసీఆర్ ముందు చూపుతో పేద కుటుంబాలకు భరోసా
- మధిర మండలం నిదానపురం గ్రామంలో రెండవ విడత కంటి వెలుగు ప్రారంభోత్సవంలో జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు

## గ్రీవెన్స్ ఫిర్యాదులు

# పరిష్కరించాలి





(మొదటిపేజీ తరువాయి..)

బాణాపురం గ్రామం, ముదిగొండ మండలం నుండి శనగల రఘు, తన కుమార్తెకు వికలాంగుల పింఛను మంజూరు కు కోరగా, డిఆర్డీఓ ను తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. చింతకాని మండలం, కొదుమూరు గ్రామం నుండి ఎస్. రమాదేవి, తన భర్త కరోనా తో మృతి చెందారని, కరోనా ఆర్థిక సహాయం మంజూరుకు కోరగా, జిల్లా వైద్యాధికారిని తగుచర్యకై ఆదేశించారు. ఏన్కూరు మండలం, తిమ్మారావుపేట గ్రామం నుండి వేముల భూక్యా మున్య, తనకు బురదరాఘవపురం గ్రామ పంచాయతీ సర్వే నెం. 469 లో తన తండ్రి పేర 5 ఎకరాలు, తన తల్లి పేర 4.09 ఎకరాలు, మొత్తం 9.09 ఎకరాలు పట్టాభూమి ఉన్నట్లు, సర్వే నెంబర్ 469 కి బదులుగా 468 గా రెవిన్యూ శాఖ వారు నమోదుచేసినట్లు, తప్పును సరిచేసి, వారిపై చర్యలు తీసుకోవాలని కోరగా, తహసీల్దార్ కు తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. కూసుమంచి మండలం భగత్ వీడు తాండ నుండి బి. రమేష్, తాను బికాం చదివినట్లు,ఉపాధికి మీ సేవ కేంద్రం మంజూరు కు కోరగా, కలెక్టరేట్ పరిపాలన అధికారిని తగుచర్యకై ఆదేశించారు. నేలకొండపల్లి మండలం గువ్వలగూడెం గ్రామం నుండి పాలడుగు శ్రీనివాసరావు, తనకు సర్వే నెం. 168 లో ఉన్న 0.32 గుంటల భూమికి ఈ-పాస్ బుక్ కొరకు కోరగా, తహసీల్దార్ కు తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. చింతకాని మండలం నాగిలిగొండ గ్రామం నుండి అరికోట్ల రామారావు, తనకు దళితబంధు మంజూరుకు కోరగా, ఎస్సి కార్పొరేషన్ ఇడి కి తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. అనంతరం కలెక్టర్ జిల్లా అధికారులతో సమావేశమై, మండల ప్రత్యేక అధికారులుగా ఉన్న జిల్లా అధికారులు మండలాల సందర్శనకు వెళ్ళిన్నప్పుడు కంటి వెలుగు శిబిరాల తనిఖీలు చేయాలని, రోజువారి తక్కువ మొబలైజేషన్ ఉన్న కేంద్రాల్లో ప్రత్యేక దృష్టి పెట్టి, శాఖల మధ్య సమన్వయం చేసి, లక్ష్యం మేరకు కంటి పరీక్షలు జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆయా మండలాల్లోని మన ఊరు-మన బడి పనుల పురోగతిని పర్యవేక్షణ చేయాలని ఆయన తెలిపారు. ప్రతి తరగతి గది, వెనుక గోడపై మంచి పెయింటింగ్ లు వేయించాలని ఆయన అన్నారు. దళితబంధు పథకంలో డెయిరీ యూనిట్ల సేకరణలో మిగులు యూనిట్లు ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు స్నేహలత మొగిలి, ఎన్. మధుసూదన్, జిల్లా రెవెన్యూ అధికారిణి శిరీష, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## రెవెన్యూ సమస్యలు త్వరగా

# పరిష్కరించాలి

### తహసీల్దార్లతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్

(ఖమ్మం-కెరటం న్యూస్) :

రెవిన్యూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. సోమవారం ఐడిఓసి లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి తహశీల్దార్లతో రెవిన్యూ సమస్యల పరిష్కారం పై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ధరణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. పెండింగ్ జిఎల్ ఎం, సక్సేషన్ దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రభుత్వ భూములు, ప్రభుత్వ సేకరణ భూముల వివరాలు సమర్పించాలన్నారు. బలహీన వర్గాలకు ఇండ్ల స్థలాల పంపిణీకి స్థలాలు గుర్తించాలన్నారు. జీవో 58, 59 లపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. బూత్ స్థాయి అధికారులకు పారితోషకం విడుదల అయినట్లు, అట్టి కాలమునకు పనిచేసిన బూత్ లెవల్ అధికారుల జాబితా సమర్పించాలన్నారు. ఫోటో సిమిలర్ వేరిఫికేషన్ ప్రక్రియపై సమీక్ష చేయాలని, క్షేత్ర స్థాయి తనిఖీలు వెంటనే పూర్తి చేయాలని కలెక్టర్ అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్, శిక్షణా అసిస్టెంట్ కలెక్టర్ రాధిక గుప్తా, ఖమ్మం ఆర్డీవో రవీంద్రనాథ్, సాంఘీక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు కె. సత్యనారాయణ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## రవన్న ఏడవ వర్ధంతి స్మారక ఉపన్యాస సదస్సు పోస్టర్ ఆవిష్కరణ

(ఖమ్మం-కెరటం న్యూస్): మార్చి 9న తొమ్మిదిన భారతదేశ విప్లవోద్యమ అగ్ర నాయకులు, సిపిఐ ఎంఎల్ కేంద్ర నాయకులు రాష్ట్ర కార్యదర్శి అమరుడు రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న ) ఏడవ వర్ధంతి సభలు గ్రామ గ్రామాన నిర్వహించాలని, మార్చి 10న హైదరాబాదులో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో భారతదేశ ఆశిస్తూ ప్రమాదం అంశం పైన నిర్వహించే స్మారక ఉపన్యాస సదస్సుపోస్టర్స్, కరపత్రాలు ఆవిష్కరణకార్యక్రమం సోమవారం కూసుమంచిలో సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా ఆధ్వర్యంలో నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ ప్రజాపంథాజిల్లా నాయకులు ఆర్ శివలింగం,పా లేరు డివిజన కార్యదర్శి సివై పుల్లయ్య మాట్లాడుతూ, భారతదేశంలో 73 ఏళ్ల తర్వాత భారత రాజ్యాంగం ఆమోదించిన కొద్దిపాటి హక్కులు కూడా ప్రశ్నార్థకంగా మారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకపక్క నిరుద్యోగం పేదరికం అసమానతలతో పాటు సకల రంగాలలో సంక్షోభాలు ఎదురవుతున్నానాయని ఆయన అన్నారు. మరో ప్రక్క మత ఉన్మాదం, మత విద్వేశం కట్టలు తెంచుకొని మంది మీద స్వైర విహారం చేస్తున్నదని ఆయన అన్నారు. ప్రగతి నిరోధక సంకుచిత భావజాలం మనుషులను ఉన్మాదులుగా మార్చుతున్నదని తిండి మీద కట్టుబాట్ల మీద విశ్వాసాల మీద స్వేచ్ఛా హక్కుల మీద, భావ ప్రకటనల మీద ఆంక్షలు, నిషేధాజ్ఞలను విధిస్తున్నదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగాన్ని ధ్వంసం చేసి మనువాద రాజ్యాంగ



నిర్మాణానికి ఏర్పాట్లు జరుగుతున్నాయని ఆయన అన్నారు. పత్రికా వ్యవస్థ, ప్రింట్ మీడియా, సోషల్ మీడియా నుంచి న్యాయవ్యవస్థ దాకా ఉన్న కనీస ప్రజాస్వామిక పిల్లర్ల ను ఆక్రమించుకొని దేశాన్ని ఉన్మాదపూరితంగా మారుస్తున్నదని ఆయన అన్నారు. అతని అంబానీ లాంటి కొద్ది మంది కుబేరుల అమెరికా లాంటి సామ్రాజ్యవాదుల బడా పెట్టుబడి పైన క్యాపిటల్ తో మోడీ,షాల పాలన దేశంలో పాసిజాన్ని బాటలు పరిచిందని ఆయన విమర్శించారు. ఐఎఫ్టియు పాలేరు ఏరియా కమిటీ కార్యదర్శి పగిడి కత్తుల రామదాసు,గోపె భిక్షం,పార్టీ మండల నాయకులు పోటు నాగేశ్వరరావు,ఏ ఐ పి కె ఎస్ డివిజన్ నాయకులు చిర్రా భిక్షం, చాపల సత్యనారాయణ, బత్తుల వీరయ్య, పోటు జోగారావు,ఎస్ గిరి,బొల్లి కొండ వీరయ్య, ఎడవెల్లి గురువారెడ్డి, బి శశిధర్ మద్దికుంట్ల నాగయ్య, కోట వెంకన్న, పి వై ఎల్ నాయకులు గాదె నరసింహారావు, బి ఝుషువా, నానీ,గూడెల్లిపెద్ద వెంకన్న పాల్గొన్నారు.

## మహిళలపై ఫాసిస్ట్ దాడులను అరికట్టాలి

### పిఓడబ్ల్యూ రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ శిరోమణి పిలుపు

(ఖమ్మం-కెరటం న్యూస్):

మహిళలపై బిజెపి ఆర్ఎస్ఎస్ కేంద్ర ప్రభుత్వ ఫాసిస్టు మనువాద దాడిని అత్యాచారాలను, హత్యలను వ్యతిరేకిస్తూ ఐక్యంగా పోరాడాలని ప్రగతిశీల మహిళా సంఘం పిఓడబ్ల్యూ రాష్ట్ర కార్యదర్శి చల్లగుండ్ల శిరోమణి పిలుపునిచ్చారు. మార్చి 8 అంతర్జాతీయ మహిళదినోత్సవ సభనుపి ఓ డబ్ల్యూ ఆధ్వర్యంలో, సోమవారం ఎం వెంకటా యపాలెంలో, గంగవరపు శ్రీనివాసరావు స్మారక భవనంలో జరిపారు.ఈ సభలో పి ఓ డబ్ల్యూ రాష్ట్ర కార్యదర్శి చల్లగుండ్ల శిరోమణిహాజరై ప్రసంగిస్తూ, నేడు దేశంలో ఫాసిస్ట్ ప్రమాదం అన్ని రంగాల్లో అన్ని వర్గాలను ముంచెత్తుతు న్నదని, బిజెపి ప్రభుత్వం కొద్ది మందిగా ఉన్న కార్పొరేట్లకు దేశ సంపద ను దోచిపెడుతున్నదని, భూములను కనిక సంపదను ప్రభుత్వ రంగ పరిశ్రమలను,రైల్వే, విమానయానం, ఎల్ఐసి లాంటి వాటిని కారు చౌకగా కార్పొరేట్లకు కట్టబెడుతున్నదని ఆమె విమర్శించారు.బిజెపి పాలిత రాష్ట్రాలలో దళితులపై ముస్లింలపై మహిళపై దాడులు హత్యలు అత్యాచారాలు విపరీతంగా పెరిగిపోయాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. కట్టబెడుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. 2020లో ఉత్తరప్రదేశ్ లోని, హత్రాసులో ఒక దళిత బాలిక సామూహిక అత్యాచారం,హత్యకు గురైన ఘటనను కవర్ చేసేందుకు వెళ్లిన కేరళ జర్నలిస్టు సిద్ధికి కప్పని పై యూపీ పోలీసులు మనీ లాండ్రింగ్ కేసులు బనాయించి అరెస్ట్ చేశారని అన్నారు. ఢిల్లీ సరిహద్దుల్లో రైతాంగం సాధించిన ఉద్యమ విజయం ప్రేరణతో మహిళలు ఉద్యమ భావుట నెగరవేయాలని కేంద్ర ప్రభుత్వ మతోన్మాద మనువాద విధానాలకు వ్యతిరేకంగా సంఘటిత సమైక్య ఉద్యమానికి నడుం బిగించాలని ఆమె పిలుపునిచ్చారు.ఈ సభలో సంఘం జిల్లా కార్యదర్శి టీ ఝాన్సీ లక్ష్మీ, పాలేరు డివిజన్ అధ్యక్షురాలు శీలం పూలమ్మ, రూరల్ మండల అధ్యక్ష కార్యదర్శులు కొట్టె సత్యావతి, బందెల లలిత, డివిజన్ నాయకులు కంపసాటి మమత తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రక్ష హాస్పిటల్స్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సి.పి.ఆర్ మీద అవగాహనా కార్యక్రమం

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

స్థానిక గుట్టలబజార్ నందు శ్రీ రామకృష్ణ విద్యాలయం లో పాఠశాల విద్యార్థులకు సి. పి. ఆర్. చేసే విధానం పై అవగాహనా కార్యక్రమం సోమ వారం నెహ్రూ నగర్ లోని శ్రీ రక్ష హాస్పిటల్స్ వారి ఆధ్వర్యంలో జరిగినది . ప్రస్తుత పరిస్తితుల్లో హఠా త్తుగా గుడెనొప్పి వచ్చి వయసు తో సంబంధం లేకుం డా కుప్ప కూలిపోతున్నారు . అటువంటి సమయంలో ఆంబ్యులెన్స్ వచ్చే లోపు ఏమి చేయాలి అనే అవగా హన ఎంతో ముఖ్యం కాబట్టి పాఠశాల విద్యార్థులకు మరియు పాఠశాల సిబ్బందికి అవగాహన కల్పిం చటం జరిగినది అని పాఠశాల అధ్యక్షులు డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు తెలిపారు . పాఠశాల ప్రధానా చార్య సంతోష గౌతం మాట్లాడుతూ డాక్టర్ మానస మరియు సిస్టర్ వనజ సి.పి.ఆర్. గురించి అలాగే బి.ఎల్.ఎస్. బేసిక్ లైఫ్ సపోర్ట్ గురించి చాలా చక్కగా పిల్లలకు మరియు టీచర్స కి వివరించి వాళ్ళతో కూడా ప్రదర్శింప చేశారు . శ్రీ రక్ష హాస్పిటల్స్ వారికి ధన్యవాదమ్ములు తెలిపారు . ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షులు డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు , పాఠశాల కార్యదర్శి ఎన్. శ్రీనివాస్ , పాఠశాల ప్రధానాచార్య సంతోష గౌతం , పాఠశాల అధ్యాపక అధ్యపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు .



# షబెబరాత్ ఐచ్ఛిక సెలవు వినియోగం పై ఇంచార్జీ డిఇఓ వైఖరి గర్హనీయం - షౌకత్ అలీ

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

షబెబరాత్ ఐచ్ఛిక సెలవు పై ఉమ్మడి ఖమ్మం జిల్లా, ఇంచార్జీ జిల్లా విద్యాశాఖాధికారి వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర ప్రాథమిక ఉపాధ్యాయ సంఘం (టిఎస్పిటిఎ) రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ షౌకత్ అలీ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పండుగలు అనేవి ప్రజల జీవితాల్లో చాలా ముఖ్యమైనవని, అటువంటి పండుగలపై రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసిన తరువాత, రాష్ట్రంలోని అన్ని సంస్థలూ విధిగా పాటించాలని, కేవలం విపత్కర పరిస్థితుల్లో మాత్రమే పర్యవేక్షణ అధికారులు వాటిని నియంత్రించే విధానం ఉంటుంది, అంతే తప్ప అధికారుల ఇష్టాయిష్టాలను బట్టి సెలవులు వినియోగం ఉండదని, మార్చి 8 నాటి ఐచ్ఛిక సెలవు వినియోగం విషయంలో ఉమ్మడి జిల్లా విద్యాశాఖాధికారి ఇచ్చిన మౌఖిక ఆదేశాలు చెల్లనేరవని ఆయన తెలిపారు. ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు మండల విద్యాశాఖాధికారులు ప్రభుత్వ ఆదేశాలు అనుసరించి మార్చి 8 నాటి ఐచ్ఛిక సెలవును నిరభ్యంతరంగా ప్రకటించ వచ్చని షౌకత్ అలీ తెలిపారు.

# పేదల కళ్ళల్లో ఆనందం నింపడం కోసమే కంటి వెలుగు

**వేలాది కుటుంబాలకు అండగా మారిన బృహత్తర పథకం కంటి వెలుగు**

**ముఖ్యమంత్రి కేసీఆర్ ముందు చూపుతో పేద కుటుంబాలకు భరోసా**

**మధిర మండలం నిదానపురం గ్రామం లో రెండవ విడత కంటి వెలుగు ప్రారంభోత్సవం లో జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు**





**వనం నాగయ్య, కెరటం న్యూస్**

పేదల కళ్ళల్లో ఆనందం నింపడం కోసమే కంటి వెలుగు పథకం ముఖ్యమంత్రి కేసీఆర్ గారు అమలు చేస్తున్నట్లు జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు గారు పేర్కొన్నారు సోమవారం నాడు మధిర మండలం నిధానపురం గ్రామం లో ఏర్పాటు చేసిన రెండవ విడత కంటి వెలుగు పథకాన్ని గ్రామ సర్పంచ్ బాధ కృష్ణారెడ్డి గారితో కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద కుటుంబా లకు అండగా నిలవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగు అమలు చేస్తున్నట్లు తెలిపారు కంటి వెలుగు శిబిరం లో వైద్యులు అందుబాటులో ఉండి పరీక్షలు చేసిన అనంతరం వారికి అవసరమైన కంటి అద్దాలను అందించడం జరుగుతోందని పేర్కొన్నారు ప్రజలెవరు కంటి సమస్యల తో బాధపడవద్దనే లక్ష్యం తో కంటి పరీక్షలు నిర్వహించి అద్దాలతో పాటుగా మందులు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు వేలాది కుటుంబాలకు అండగా మారిన బృహత్తర పథకం కంటి వెలుగు అన్నారు ముఖ్యమంత్రి కేసీఆర్ గారి ముందు చూపు తో పేద కుటుంబాలకు భరోసా కలుగుతుందని స్ప ష్టం చేశారు ఈ కంటి వెలుగు ను అందరూ సద్వి నియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమం లో ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



# ఆరెగూడెంలో ఘనంగా లింగమంతుల జాతర





**నేలకొండపల్లి, కెరటం న్యూస్**



మండలంలోని ఆరెగూడెం గ్రామంలో లింగమంతుల స్వామి జాతరను యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘనం గా నిర్వహించారు. ఈ సంద ర్భంగా గ్రామానికి చెందిన యాదవులు సాంప్రదాయ పద్ధతిలో మహిళల కోలాటాలు, బేరీలు, గజ్జల చప్పుళ్ళు, కత్తులు కటారుల విన్యాసం, భక్తుల జయజయద్వానాల నడుమ జాతర అట్టహాసంగా ప్రారంభమైంది. ఓ లింగ శంభులింగ అంటూ జనం పెద్ద ఎత్తున జాతరకు తరలివచ్చారు. రెండేళ్లకొకసారి జరిగే జాతర కావడంతో భక్తులు పోటెత్తారు. కుటుంబ సమేతంగా తెల్లవారుజామునే భక్తులు గుడి వద్దకు చేరుకొని తాము మొక్కిన మొక్కలను తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు, గ్రామ పెద్దలు చిలకల భూషయ్య, చిలకల వెంకయ్య, గోరంట్ల కృష్ణయ్య, గ్రామ సర్పంచ్ దొనకొండ రామకృష్ణ, మాజీ సర్పంచి గోరంట్ల నారాయణ, మీగడ లింగరాజు, గోళ్ళ అచ్చాలు, మారుతి సైదయ్య, గొలుసు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ షాపులను జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ ఆకస్మిక తనిఖీ

**ఖమ్మం, మార్చి 6: రఘునాథపాలెం**



వివి. పాలెం, కొణిజేర్ల మండలం తణికెళ్ల లోని రేషన్ షాపులను జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ సోమవారం ఆకస్మిక తణిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ రేషన్ షాపుల్లో నిల్వలు, పంపిణీ, ప్రారంభ నిల్వల వివరాలను పరిశీలించారు. రేషన్ కొరకు వచ్చిన వినియోగదారులతో మాట్లాడుతూ, సమయానికి రేషన్ అందుతున్నది లేనిది, తూకం సక్రమంగా ఉంటున్నది, లేనిది వివరాలను అడిగి తెలుసుకున్నారు. పంపిణీ ప్రక్రియలో ఏమైన సమస్యలు ఉన్నాయా అని తెలుసుకున్నారు. నిల్వ వివరాలు, అందించే రేషన్, ఉచితంగా అందిస్తున్నది పట్టికలో పొందుపర్చి, వినియోగదారులకు కన్పించేలా స్పష్టంగా వివరాలు బోర్డులో ప్రదర్శించాలని కలెక్టర్ చౌక దుకాణాల డీలర్లను ఆదేశించారు. రేషన్ పంపిణీలో పారదర్శకంగా ఉండేందుకు గాను లబ్ధిదారుడు స్వయంగా వచ్చి రేషన్ తీసుకునే విధానం ద్వారా పంపిణీ ప్రక్రియ జరుగుతుందని ఆయన తెలిపారు. రేషన్ ఇస్తున్న తీరును కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ పర్యటన సందర్భంగా పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ సోములు, అధికారులు తదితరులు ఉన్నారు.

# చావా అప్పారావు ఆదర్శప్రాయుడు

## దేశంలో రాష్ట్రంలో పొంచి ఉన్న బిజెపి మతోన్మాద ప్రమాదం తిప్పికొట్టేందుకే 17న జన చైతన్య యాత్రలు

## సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం







**నేలకొండపల్లి, కెరటం న్యూస్**

ఖమ్మం డివిజన్లో సిపిఐ(ఎం)ను అగ్రభాగాన నిలపడంలో, సమస్యలపై ప్రజలను చైతన్యవంతం చేయడంలో కీలక భూమిక పోషించిన ఉద్యమ కెరటం చావా అప్పారావు ఆదర్శప్రాయుడని సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం కొనియాడారు. సోమవారం మండలంలోని మోటాపురం గ్రామంలో గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మరణించిన చావా అప్పారావు సంస్మరణ సభ పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి ఇంటూరి అశోక్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తమ్మినేని తొలుత అప్పారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం జరిగిన సభలో తమ్మినేని మాట్లాడుతూ చావా అప్పారావు చిన్ననాటి నుండి సిపిఐ(ఎం) పట్ల అత్యంత విశ్వాసం, అంకితభావం, నిబద్ధతతో పార్టీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేశారని అన్నారు. తన జీవన ప్రయాణంలో ఎన్ని ఆటుపోట్లు, అడ్డంకులు ఎదురైనా ధైర్యంగా ఎదుర్కొంటూ అన్నింటిని అధిగమిస్తూ తన చివరి శ్వాస వరకు ఎర్రజెండా కోసం తపించిన మహోన్నత వ్యక్తి అన్నారు. ఆయన మరణం పార్టీ అభివృద్ధికి తీరని లోటు అన్నారు. నేడు రాష్ట్రంలో, కేంద్రంలో బిజెపి, ఆర్ఎస్ఎస్ మతోన్మాద ప్రమాదం పొంచి ఉందన్నారు. భారత ప్రజాస్వామ్యానికి లౌకికతత్వానికి ఆయువుపట్టుగా ఉన్న రాజ్యాంగం స్థానంలో బిజెపి ఆర్ఎస్ఎస్ అత్యంత ప్రమాదకరమైన మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేసేందుకు కుట్ర చేస్తుందన్నారు. ఇప్పటికే అనేక రాష్ట్రాలలో కులాలు, మతాల పేరుతో ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతూ రాజకీయం, అధికారం ముసుగులో మన ధర్మశాస్త్రాన్ని బలవంతంగా ప్రజలపై రుద్దేందుకు ప్రయత్నిస్తుందన్నారు. రానున్న కాలంలో దానిని మరింత విస్తరించేందుకు ప్రయత్నిస్తుందన్నారు. మరో పక్క తన అధికార అహంకారంతో ప్రభుత్వ రంగ సంస్థలను కొంతమంది కార్పొరేట్ శక్తులకు పెట్టుబడిదారులకు అప్పనంగా దోచిపెడుతుందని విమర్శించారు. బిజెపి కుట్రపూరిత రాజకీయాలను ప్రజలకు అర్థమయ్యేలా వారి విధానాలను తిప్పి కొట్టి మతసామరస్యాన్ని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు సిపిఎం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జన చైతన్య బస్సు యాత్రలను ఈ నెల 17న ప్రారంభించునున్నట్లు ఆయన తెలిపారు. బిజెపి మతోన్మాద విధానాలను ఎండగట్టడమే చావా అప్పారావుకు ఇచ్చే ఘనమైన నివాళి అన్నారు. అనంతరం ఇటీవల గ్రామంలో అనారోగ్యంతో మరణించిన శ్యామలేటి వెంకటేశ్వర్లు కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంతరావు, సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, సిపిఐఎంఎల్ ప్రజాపంధ రాష్ట్ర నాయకులు పోటు రంగారావు, సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాదు, బిజెపి జిల్లా కార్యదర్శి నున్న రవికుమార్, టిడిపి జిల్లా నాయకులు శివయ్య, సిపిఐ(ఎం) సూర్యాపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, సిపిఐఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్, బుగ్గవీటి సరళ, మాచర్ల భారతి, గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు భూక్య వీరభద్రం, జిల్లా నాయకులు గొడవర్తి నాగేశ్వరరావు, బండి పద్మ, మండల కార్యదర్శి కె.వి రామిరెడ్డి, టిఆర్ఎస్ మండల నాయకులు గుడిమళ్ల మధు, సిపిఐ(ఎం) నాయకులు ఏలూరి రంగారావు, రచ్చ నరసింహారావు, రాసాల కనకయ్య, బెల్లం లక్ష్మి, గుగులోతు వీరు నాయక్, కట్టెకోల వెంకన్న, పెద్దిరాజు నరసయ్య, భాగం నరసింహారావు, ఏలూరి రామారావు, అప్పారావు కుమారులు చావా లెనిన్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# హెూళీ కలర్ ఫుల్‌గా జరుపుకోవాలి

## బాధల్లో ఉన్న వారికి ఓదార్పునివ్వాలి

## సహజ సిద్ధమైన రంగులు వాడాలి

## ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు ఎంపీ నామ నాగేశ్వరరావు హెూళీ పండుగ శుభాకాంక్షలు



**ఖమ్మం మార్చి 6,కెరటం న్యూస్ :**

సంబరాల రంగుల హెూళీ పండుగను అంబరాన్నంటేలా అత్యంత ఘనంగా సంప్రదాయ పద్ధతిలో ఆనందోత్సహాలతో కలర్ ఫుల్ గా జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు సోమవారం ఒక ప్రకటనలో తెలంగాణా రాష్ట్ర ప్రజలకు ప్రత్యేకించి ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు హెూళీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. దీపావళి తర్వాత దేశంలో అత్యంత వేడుకగా జరుపుకునే హిందువుల పండుగల్లో ఇదీ ఒకటి అని అన్నారు. వయసుతో సంబంధం లేకుండా చిన్నా పెద్దా, యువత అనే తారతమ్యం లేకుండా అందరూ అత్యంత ఉత్సాహంగా, ఉల్లాసంగా జరుపుకునే పండుగ హెూళీ పండుగ అన్నారు. ఈ పండుగ అందరి జీవితాల్లోని చీకట్లను తొలగించి, బతుకులను రంగులమయం చేసి, కొత్తదనాన్ని తీసుకొచ్చి, ఎన్నో మధురానుభూతులు మిగుల్చుతుందని నామ ఆకాంక్షించారు. రంగులు, పూలు చల్లుకోవడం ద్వారా అందరి జీవితాల్లో ప్రేమ, సౌభాగ్యాలు వెల్లివిరిస్తాయని నామ పేర్కొన్నారు. కష్టంలో ఉన్న వారికి చేయూతనిస్తూ, బాధలో ఉన్న వారికి ఓదార్పును ఇస్తూ పండుగ జరుపుకోవాలన్నారు. సురక్షితమైన, సహజసిద్ధంగా తయారు చేసుకున్న రంగులు చల్లుకుంటూ ఆట పాటలతో ఆనందోత్సహాలతో పండుగ జరుపుకోవడం ఎంతో ఆరోగ్యదాయకమన్నారు. రసాయనాలతో తయారు చేసిన రంగులుకు దూరంగా ఉండడమే మంచిదన్నారు. రాత్రి వేళ హెూలికను దహనం చేసేటప్పుడు ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలని నామ తెలిపారు.

# సీతమ్మ సాగర్ ప్రాజెక్టు భూ సేకరణ రెండవ సర్వే పై కలెక్టర్ కి ఫిర్యాదు

**కెరటం న్యూస్ మార్చి 6 దుమ్ముగూడెం :**



సీతమ్మ సాగర్ ప్రాజెక్టురెండవసారి భూ సేకరణ పై, జిల్లా కలెక్టర్ ని సోమవారం గ్రీవెన్స్ లో సీతమ్మసాగర్ ప్రాజెక్టు భూ నిర్వాసితుల సంఘం అధ్యక్షులు కొమరం దామోదర రావు, రైతులు కలిసి,మెమోరాండం అందజేశారు ఈ సందర్భంగా ఆయన కలెక్టర్ అనుదీప్ తో మాట్లాడుతూ.. రైతాంగానికి తెలప కుండాసర్వే జరపటంపె పిర్యాదుచేసారు రెండోసారి జరిపే భూసేకరణలో భూములు కోల్పోతున్న రైతులకు ఎకరానికి నష్టపరిహారం 30లక్షలు యివ్వాలని,, వర్షాకాలంలో వచ్చే పైనీటిమళ్ళింపువిషయంలోఎటువంటి చర్యలు చేపడుతున్నారో తెలపాలని,, మిగిలిన భూములకు సాగు నీరు అందించే విషయమై స్పష్టత యివ్వాలని,అసలు ప్రాజెక్టు డి .పి. ఆర్ ప్రజల ముందు ఉంచాలని ఆయన కలెక్టర్ ని కోరారు దీనికి సానుకూలంగా స్పందించిన కలెక్టర్ అధికారులను పంపించి ఈ విషయాలపై రైతులకు ఆ ప్రాంత ప్రజలకు స్పష్టత ఇచ్చేలా చర్యలు తీసుకుంటామని భూ నష్టపరిహారం పెంపు విషయంపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు ఈకార్యక్రమంలో తుష్టికామరాజు,పొడియంబొజ్జి,, కోంద్రు లవేందర్, సిహెచ్ మిత్రా, పొడియం లలిత తదితరులు పాల్గొన్నారు

# కె వెంకటేశ్వరరావు క్రీడాకారులను ప్రోత్సహించడం అభినందనీయం

**కె.వి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభ కార్యక్రమంలో. దోమల రమేష్.**

**కెరటం న్యూస్ మార్చి 6 దుమ్ముగూడెం :**



మండల పరిధి ములకాపాడులో కొర్స వెంకటేశ్వరరావు (కె.వి ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న టీవీ క్రికెట్ టోర్నమెంట్ ని దుమ్ముగూడెం సీఐ దోమల రమేష్ జెడ్పిటిసి తెల్లం సీతమ్మ ఎంపీపీ రేసులక్ష్మీల తో కలిసి సోమవారం ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొర్స వెంకటేశ్వరావు ఉన్నత ఉద్యోగం చేస్తూ ఆదివాసి గిరిజన జాతిని , తాను పుట్టిన ప్రాంతాన్ని గుర్తు చేసుకుంటూ ఈ ప్రాంత క్రీడాలను ప్రోత్సహించడం అభినందనీయమని కొనియాడారు దుమ్ముగూడెం మండలాలకి పరిమితం కాక భద్రాచలం నియోజక వర్గంలో వివిధ మండలాల్లో ఆయన ఆధ్వర్యంలో ఆర్థికంగా సహాయ సహకారాలు అందిస్తూ నగదు బహుమతులను అందిస్తూ క్రీడలను ప్రోత్సహిస్తూ క్రీడలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు యువత క్రీడలతో పాటు చదువులలో కూడా రాణించాలని ఆయన అన్నారు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎటువంటి తగాదాలకు తావు లేకుండా క్రీడలను శాంతియుతంగా కొనసాగించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఏ వి ఎస్ పి రాష్ట్ర ఉపాధ్యక్షులు సోయం కామరాజి ఏ టి ఏ రాష్ట్ర అధ్యక్షు లు కల్లూరి జయ బాబు సోందె మల్లుదొర సర్పంచ్ లు :గుండి వెంకటేశ్వర్లు, తెల్లం వరలక్ష్మి, కల్లూరి దేవి, జ్యోతి కొమరం బాలకృష్ణ, కారం గాంధీ బి ఎస్ ఆర్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అన్నెం సత్యనారాయణ మూర్తి, కనితి రాముడు ,డా " పుల్లారెడ్డి శ్రీనివాస్ మైతూ కూరి శ్రీ కాంత్ పొడియం సుబ్బారావు కొత్తపల్లి ఉప సర్పంచ్ కొర్స చందర్ రావు తదితరులు పాల్గొన్నారు.